RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

10 డిసెంబర్ 2022

శనివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :281

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.





## చీకట్లో వెలిగించిన చిరుదీపమే బీఆర్ఎస్

### ఎర్రకోటపై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే... బీఆర్ఎస్ నినాదం ఇదే

### కర్ణాటకతోనే బీఆర్ఎస్ రాజకీయ ప్రస్థానం ప్రారంభం

- బీఆర్ఎస్ నినాదం.. అబ్ కీ బార్ కిసాన్ కా సర్కార్
- ఈ నెల 14న ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్న కేసీఆర్
- ఈసీ లేఖపై సంతకం చేసిన కేసీఆర్
- తెలంగాణ పటం స్థానంలో భారతదేశ చిత్రపటం
- జై తెలంగాణకు బదులుగా జై భారత్ నినాదం
- కార్యక్రమానికి హాజరైన కుమారస్వామి, ప్రకాశ్ రాజ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాజకీయాలంటే ఒక పార్టీ ఎన్నికల్లో గెలవడం, ఓడిపోవడం కాదు. ఎన్నికల్లో ప్రజలు గెల వాలె. ప్రజా ప్రతినిధులు గెలవాలె. సరిగ్గా ఇదే పరివర్తన కోసం ఏర్పాటైందే బీఆర్ఎస్ పార్టీ. ఎన్నో విమర్శలను అధిగమించి ఇంతదూరం వచ్చినం. ఎవరో ఒకరు చైతన్య దీపం వెలిగించకపోతే ఈ దేశంలో కారు చీకట్లు కొనసాగుతునే ఉంటయి. ఈ చీకట్లో వెలిగించిన చిరుదీపమే బీఆర్ఎస్ పార్టీ అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

-మిగతా 2లో



## యువతి సేఫ్... నిందితుడు అరెస్ట్

### రంగారెడ్డి జిల్లాలో 100 మందితో వచ్చి సినీ ఫక్కీలో యువతి కిడ్నాప్

- డెంటల్ డాక్టర్ వైశాలిని ఎత్తుకెళ్లిన యువకుడు
- తనతో వివాహానికి ఒప్పుకోలేదన్న కోపంతో దాడి
- ఇంట్లో ఫర్నిచర్, వాహనాలు ధ్వంసం
- అడ్డొచ్చిన వారిపై దాడి


హైదరాబాద్(శుభ తెలంగాణ): రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి కిడ్నాప్ కేసులో పురోగతి కనిపించింది. తాను క్షేమంగానే ఉన్నానంటూ తమ తండ్రికి కిడ్నాప్ కు గురైన యువతి ఫోన్ చేసి చెప్పింది. దీంతో యువతి ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన పోలీసులు ఆమె తండ్రిని తీసుకుని వెళ్లారు. ఈ కేసులో నిందితుడు నవీన్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది.

**అసలేం జరిగింది..?**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల

-మిగతా 2లో

## కోర్టు ఉత్తర్వులంటే అంత చులకనా?



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్ లోని హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్ధరణలో జాప్యంపై హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. దీనికి ఆర్థిక, పర్యాటక శాఖ కార్యదర్శులు, జీహెచ్ఎంసీ కమిషనర్ హాజరయ్యారు. విచారణకు హాజరుకాని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులంటే అధికారులకు అంత చులకనగా ఉందా అని వ్యాఖ్యానించింది. నాన్ బెయిలబుల్

-మిగతా 2లో

## మస్క్ కు సహకరిస్తాం... కానీ ఇక్కడే యూనిట్లు స్థాపించాలి



హైదరాబాద్(శుభ తెలంగాణ) భారత్ లోనూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలని ఎలాన్ మస్క్ ఎప్పటినుంచో అనుకుంటున్నారు. తన టెస్లా సంస్థ ఉత్పత్తి చేసే ఎలక్ట్రిక్ కార్లతో భారత్ లో అడుగుపెట్టాలని మస్క్ చాలాకాలం కిందటే ప్రణాళికలు రూపొందించినా, ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. దిగుమతి చేసుకున్న కార్లను విక్రయించేందుకు అనుమతిస్తేనే భారత్ కు వస్తామని మస్క్ అప్పట్లో తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఎలాన్ మస్క్ కు సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, కానీ మస్క్ తమ పరిశ్రమలను వేరే దేశాల్లో స్థాపించి, వాటి ఉత్పత్తులను భారత్ లో విక్రయిస్తామంటే కుదరదని

-మిగతా 2లో

## షర్మిల దీక్ష భగ్నం

### అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించిన పోలీసులు

- ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమరణ దీక్ష
- దీక్షకు అనుమతి లేదంటూ అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కేసీఆర్ పతనానికి ఇదే నాంది అన్న షర్మిల



హైదరాబాద్(శుభ తెలంగాణ): తన పాద యాత్రకు అనుమతి ఇవ్వకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు

-మిగతా 2లో



## తెలంగాణ జోలికి రావొద్దు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ తన సలహాదారుడిని మార్చుకోవాలని చెప్పారు. సజ్జలను ఎవరైనా సలహాదారుడిగా పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. 'ఒకప్పుడు

-మిగతా 2లో

## పార్టీలు మార్చే కేసీఆర్‌ను ప్రజలెవరూ నమ్మరు



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్ పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. 'టీఆర్ఎస్ బీఆర్ఎస్ కాదు.. త్వరలో వీఆర్ఎస్ కాబోతోంది' అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలు మార్చే కేసీఆర్ ను ప్రజలెవరూ నమ్మరని చెప్పారు. మూడోసారి అధికారం చేపట్టేందుకే రంగులు, పార్టీల పేర్లు మారుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు కాలం చెల్లిందన్నారు.

-మిగతా 2లో

## తెలంగాణ బీజేపీ అడ్డా అని చాటి చెబుదాం



హైదరాబాద్(శుభ తెలంగాణ): లక్షలాది మందిని సమీకరించి కరీంనగర్ లో ఈనెల 15న జరిగే బహిరంగ సభను విజయవంతం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతారని వెల్లడించారు. ఈ సభను సక్సెస్ చేయడం ద్వారా తెలంగాణ బీజేపీకి అడ్డా అని నిరూపిస్తామని తెలిపారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేననే సంకేతాలను ప్రజల్లోకి పంపుతామని చెప్పారు. ఇవాళ జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని వేంపేట సమీపంలో ప్రజా సంగ్రామ యాత్ర శిబిరం వద్ద జిల్లా ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో

-మిగతా 2లో

## ఎయిర్ పోర్ట్ మెట్రోకు కేసీఆర్ శంకుస్థాపన



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. మెట్రో రైల్ రెండో దశకు ముఖ్య ఎమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. నాగోల్-రాయదుర్గం కారిడార్‌కు

-మిగతా 2లో

## వణికిస్తున్న 'మాండౌస్' తుఫాను..



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఏపీ, తమిళనాడు రాష్ట్రాలను మాండౌస్ తుఫాన్ వణికిస్తోంది. సైక్లోన్ ప్రభావంతో ఇప్పటికే పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అటు పుదుచ్చేరిలోనూ నాన్ స్టాప్ వర్షాలు పడుతున్నాయి. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మాండౌస్ సైక్లోన్... తీవ్ర తుఫానుగా మారింది. అర్ధరాత్రి తర్వాత తుఫాను తీరం దాటే అవకాశముందని ఐఎండీ ఆఫీసర్లు

-మిగతా 2లో

## కేంద్ర నిధులతోనే రాష్ట్రాభివృద్ధి



హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకట స్వామి అన్నారు. రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ పై అధిక ధరలు వేసి ప్రజల మీద భారం మోపుతున్నారని చెప్పారు. కేంద్ర నిధులతోనే

-మిగతా 2లో

## సీఎం కేసీఆర్ సభలో మహిళల ఆందోళన



హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో కొంతమంది మహిళలు ఆందోళనకు దిగారు. మెట్రో సెకండ్ ఫేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత తెలంగాణ పోలీస్ అకాడమీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. అయితే.. కేసీఆర్ మాట్లాడుతున్న సమయంలో కొంతమంది మహిళలు

-మిగతా 2లో

## తెలంగాణ జోలికి రావొద్దు

-మొదటి పేజి తరువాయి

తమిళ నాడు నుంచి అంధ్రప్ర దేశ్ విడిపోయింది. మళ్లీ అంధ్రను తమిళనాడులో కలుపుకోవాలని చెప్పాలి అంతేతప్ప తెలంగాణ జోలికి రావొద్దు' అంటూ మండిపడ్డారు. తెలంగాణ, ఏపీ మళ్లీ ఉమ్మడి రాష్ట్రంగా ఉండాలన్నదే తమ విధానమని, అలా కాగలిగితే మొదట స్వాగతించేది వైఎస్ఆర్ కాంగ్రెస్?పార్టీనే అని సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. సజ్జల కామెంట్స్ పై తెలంగాణలోని పలువురు ప్రజాప్రతినిధులు తీవ్రంగా తప్పుపడుతున్నారు.

## షర్మిల దీక్ష భగ్నం

-మొదటి పేజి తరువాయి

భగ్నం చేశారు. దీక్షకు అనుమతి లేదంటూ ఆమెను అడ్డుకున్నారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు దీక్షలో కూర్చున్న షర్మిలను పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి పోలీసు వాహనంలో ఆమెను బలవంతంగా తరలించారు. అడ్డుకునేందుకు యత్నించిన కార్యకర్తలను పక్కకు తోసేసి ఆమెను తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కేసీఆర్ మరోసారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పదేపదే తప్పు చేస్తున్నారని... ఆయన పతనానికి ఇదే నాంది అని అన్నారు. మరోవైపు షర్మిలపై కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు చెపుతున్నారు.

## ఎయిర్ పోర్ట్ మెట్రోకు కేసీఆర్ శంకుస్థాపన

-మొదటి పేజి తరువాయి

కొనసాగింపుగా దీన్ని నిర్మించనున్నారు. రాయ ఎదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు నిర్మించనున్న ఎయిర్ పోర్ట్ ఎక్స్ ప్రెస్ మెట్రోకు మైండ్ స్పేస్ వద్ద కేసీఆర్ భూమిపూజ చేశారు. ప్రత్యేక పూజలను నిర్వహించి పునాదిరాయి వేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. 31 కిలోమీటర్ల మేర ఈ మెట్రో లైన్ ను నిర్మించనున్నారు. రూ. 6,250 కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. మూడేళ్లలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మెట్రో లైన్ నిర్మాణానికి మొత్తం నిధులను రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఎయిర్ పోర్టుకు 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంటుంది.

## కోర్టు ఉత్తర్వులంటే అంత చులకనా?

-మొదటి పేజి తరువాయి

వారంట్ జారీ చేసి జైలుకు పంపిస్తామని హైకోర్టు పేర్కొంది. జీతాలు, సదుపాయాలు నిలిపివేస్తే.. అప్పుడు కదలిక వస్తుందని తెలిపింది. తదుపరి విచారణకు అరవింద్ కుమార్ తోపాటు సీఎస్ కూడా హాజరు కావాలని ఆదేశించింది. హిల్ ఫోర్ట్ ప్యాలెస్ పునరుద్ధరణపై విచారణను ఈనెల 23కి వాయిదా వేసింది.

## పార్టీలు మార్చే కేసీఆర్‌ను ప్రజలెవరూ నమ్మరు

-మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్సీకవితకు నిజామాబాద్ లో ఓటర్లు ఎలా బుద్ధి చెప్పారో..రాబోయే ఎన్నికల్లో రాష్ట్రమంతా కేసీఆర్ కు అలానే బుద్ధి చెబుతారని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలు, ఉద్యోగాల కల్పన చేసిన కాంగ్రెస్ కు రాష్ట్రంలో జనం పట్టం కట్టబోతున్నారని చెప్పారు. నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఇంట్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన తాత్కాలిక ప్రయోజనాల కోసం మాట్లాడుతారని రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లచట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెట్టినప్పుడు కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. తామంతా పోరాటం చేసిన సమయంలో కేసీఆర్ ఎక్కడున్నారని అన్నారు. ముందుగా రాష్ట్ర సమస్యలను పరిష్కరించాలని, ధరణితో 25 లక్షల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. ముందు ఆ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పంటబీమా పథకం అమలు చేయడం లేదని, చెరుకు ఫ్యాక్టరీని పున: ప్రారంభిస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ సాయం పొందాలంటే రైతు చచ్చిపోవాలా..? అని ప్రశ్నించారు. రైతుబీమా గురించి గొప్పలు చెప్పుకోవడం ఎందుకన్నారు. 80 వేల మందికి రైతు బీమా ఇచ్చానని కేసీఆర్ చెబుతున్నారని, 8 వేల మంది మాత్రమే చనిపోయారని ఎన్సీఆర్బీ లెక్కలు చెబుతున్నాయని అన్నారు. ఒక లక్షా 50 వేల మంది రైతులను కేసీఆర్ పొట్టనబెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అందర్నీ ఢిల్లీకి పిలిచి.. ఎమ్మెల్సీ కవితను మాత్రం వారి ఇంట్లో విచారిస్తారట అంటూ రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడారు. ఆప్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కాంగ్రెస్ ను లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఆకలి సూచికలో ఇండియా 108వ స్థానంలో ఉన్నందున బీజేపీ ఓట్లు అడుగుతుందా..? అని ప్రశ్నించారు. అభివృద్ధి నమూనా బీజేపీ దగ్గర ఏముందని ప్రశ్నించారు. 'నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ ఇచ్చిండు.. మోడీ బోర్డే ఇవ్వలేదు. ఇప్పటికీ పసుపు బోర్డు ఎక్కడ..?' అని ప్రశ్నించారు.

## తెలంగాణ బీజేపీ అడ్డా అని చాటి చెబుదాం

-మొదటి పేజి తరువాయి

బండి సంజయ్ మాట్లాడారు. పార్టీ సంస్థాగత బలోపేతం, పోలింగ్ బూత్ ల ఏర్పాటుతోపాటు ఈనెల 15న కరీంనగర్ లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభ ఏర్పాట్లు, జన సమీరణ, సభ సక్సెస్ కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై ఈసందర్భంగా చర్చించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళతారనే సంకేతాలొస్తున్నాయని సంజయ్ అన్నారు. ఈ క్రమంలో 5వ విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభ కరీంనగర్ జిల్లాలో జరగబోతోందని తెలిపారు. ఈ 5 రోజులు పూర్తిగా సభ సక్సెస్ పైనే దృష్టి పెట్టాలన్నారు. ప్రతిచోట సభ గురించే చర్చ జరిగేలా ప్రచారం చేయండని పార్టీ శ్రేణులకు నిర్దేశించారు.

**బీజేపీలోకి ఎన్ఆర్ఐ స్మితారెడ్డి**

ప్రవాస భారతీయురాలు, వ్యాపారవేత్త బోదనపల్లి స్మితారెడ్డి బీజేపీలో చేరారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడకు చెందిన స్మితారెడ్డి ఈరోజు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, అధికార ప్రతినిధి టి.వీరేందర్ గౌడ్ లతో కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి ప్రజాసంగ్రామ యాత్ర లంచ్ శిబిరం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్.. స్మితారెడ్డికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ సిద్ధాంతాలు, విధానాలకు ఆకర్షితురాలినై పార్టీలో చేరుతున్నట్లు స్మితారెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తానన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో క్రియాశీలక పాత్ర పోషిస్తానని చెప్పారు.

## మస్క్ కు సహకరిస్తాం... కానీ ఇక్కడే యూనిట్లు స్థాపించాలి

-మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. మస్క్ భారత్ లోనే తమ యూనిట్లు స్థాపించి, వాటి ఉత్పాదనలు విక్రయించుకుంటే కేంద్రం స్వాగతిస్తుందని గడ్కరీ వివరించారు. చైనా వంటి దేశాల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి, భారత్ లో విక్రయాలు జరుపుతామంటే అంగీకరించబోమని అన్నారు. ఎలాన్ మస్క్ భారత్ లోని ఏ రాష్ట్రంలో అయినా తమ యూనిట్లు స్థాపించుకోవచ్చని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, రాయితీలు ఇస్తామని గడ్కరీ పేర్కొన్నారు. భారత్ లో ఆటోమొబైల్ రంగంలో ప్రతి ఏడాది రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని తెలిపారు.

# చీకట్లో వెలిగించిన చిరుదీపమే బీఆర్ఎస్

-మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పతాకాన్ని ఎగుర వేసినందుకు చాలా సంతోషంగా ఉన్నది. అందరికీ శుభాకాంక్షలు. ఆనాడు పిడికెడు మందిమి వేలై, లక్షలై ఉప్పెనలా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. ఊహించని రీతిలో దేశానికే మార్గదర్శనం చేస్తున్నం. అద్భుతమైన ప్రగతితో ముందుకు పోతున్నం. ఇవాళ మన టీఆర్ఎస్ కుటుంబ సభ్యుల సంఖ్య 60 లక్షలు. ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా, మంత్రులుగా, చైర్మన్లుగా, సర్పంచులుగా లక్షలాదిమంది నాయకత్వం తయారైంది అని కేసీఆర్ పేర్కొన్నారు.

**రత్నగర్భ అయినా దేశాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలి..**

కరోనా క్లిష్ట సమయంలో దేశమంతా ఆర్థికంగా వెనుకకు పోయినా, తెలంగాణ రాష్ట్రం మాత్రం ఆర్థిక క్రమశిక్షణ, నియంత్రణతో నిలదొక్కుకున్నది అని సీఎం స్పష్టం చేశారు. ఒకనాడు కరువు కాటకాలతో కునారిల్లిపోయి, పల్లె పల్లెనా పల్లేర్లు మొలిసే అని పాడుకున్న మనం నేడు పాలమూరు తల్లి సాగునీటితో, అద్భుతమైన పంటలతో పచ్చని పైట కప్పుకున్నది అని పాడుకుంటున్నం. ఎక్కడివాళ్లం అక్కడ పనిచేసుకుంటూ ముందుకు సాగితేనే ఇంత అభివృద్ధి సాధ్యమైంది. ఇంత వెనుకబడిన ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రాంతాన్నే ఇంత గొప్పగా మనం అభివృద్ధి చేసుకున్నపుడు రత్నగర్భ అయిన భారతదేశాన్ని ఇంకెంత గొప్పగా అభివృద్ధి చేసుకోగలం. అద్భుతమైన జల వనరులు, సాగు భూమి, సమ శీతోష్ణ వాతావరణం ఈ ప్రపంచంలో మరే దేశానికీ లేదు. మనకున్న వసతులకు ప్రపంచంలోనే అతిపెద్ద ఫుడ్ చైన్ దేశంగా ఇండియా మారాల్సి ఉండే. మానవ వనరులను వాడుకోలేక పోతున్నం అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

యువతను మత్తోన్మాదులుగా మార్చే కుట్ర..
అద్భుతమైన యువ సంపత్తి నిర్వీర్యమై పోతున్నది.
యువతను మత్తోన్మాదులుగా మార్చే కుట్రలు జరుగుతున్నాయని కేసీఆర్ ధ్వజమెత్తారు. దీన్ని మార్చాల్సిన అవసరం ఉన్నది. ఇది బీఆర్ఎస్ నుంచే ప్రారంభం కావాలె. ఇందులో భాగంగా దేశంలో భావజాల వ్యాప్తిని, దేశ ప్రజలను చైతన్యం చేయాల్సి ఉంది. ఉత్తమమైన, గుణాత్మకమైన మార్పు కోసం ఉన్నతస్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతి కోసం బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తది. ఇన్నాళ్లూ మనం కొనసాగిస్తూ వచ్చిన అదే అంకితభావంతో ముందుకు పోదాం అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

**రైతుల ధర్నాలు ఇంకెంత కాలం..?**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా, నూతన విధానాలను అమల్లోకి తెద్దాం. 40 కోట్ల ఎకరాల సాగు భూమి ఉండి, 70 వేల టీఎంసీల నీటి వనరులుండి, రైతుల ధర్నాలు ఇంకెంత కాలం? ఆకలి ఇండెక్సులో మనం ఎందుకు ముందు వరుసలో ఉన్నాం? ఎన్నో ఉద్యమాలు వచ్చినా ఈ దేశంలో పరిస్థితి ఎందుకు మారడం లేదు? రాజకీయాలంటే ఒక పార్టీ ఎన్నికల్లో గెలవడం, ఓడిపోవడం కాదు. ఎన్నికల్లో ప్రజలు గెలవాలె. ప్రజా ప్రతినిధులు గెలవాలె. సరిగ్గా ఇదే పరివర్తన కోసం ఏర్పాటైందే బీఆర్ఎస్ పార్టీ. ఎన్నో విమర్శలను అధిగమించి ఇంతదూరం వచ్చినం. ఎవరో ఒకరు చైతన్య దీపం వెలిగించకపోతే ఈ దేశంలో కారు చీకట్లు కొనసాగుతునే ఉంటయి. ఈ చీకట్లో వెలిగించిన చిరుదీపమే బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్ పేర్కొన్నారు.

**కర్ణాటకతోనే బీఆర్ఎస్ రాజకీయ ప్రస్థానం ప్రారంభం : సీఎం కేసీఆర్**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలతోనే భారత రాష్ట్ర సమితి రాజకీయ ప్రస్థానం ప్రారంభం అవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ ఈ విషయాన్ని వెల్లడించారు. రాబోయే కర్నాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ జేడీఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిస్తూ ప్రచారంలో పాల్గొంటాం అని పేర్కొన్నారు. మన రాష్ట్ర సరిహద్దులో ఉన్న కర్నాటక ఎన్నికల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొని, జేడీఎస్ పార్టీని గెలిపించి కుమారస్వామిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. అందుకు తెలంగాణలో అమలవుతున్న విద్యుత్, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం తదితర పథకాలను వారికి వివరిద్దాం అని సూచించారు. గతంలో కర్నాటక పోయినప్పుడు చెప్పినట్టే కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. భగవంతుని కృపతో, మన పట్టుదలతో మరోసారి సీఎం అవుతాడనే విశ్వాసం ఉందని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ జాతీయ రాజకీయ ప్రస్థానం కర్నాటకతోనే ప్రారంభం అవుతుందని సీఎం ఉద్ఘాటించారు.

**తెలంగాణ కీర్తి కిరీటాన్ని భరతమాత పాదాల ముందు పెడుదాం..**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు మనం తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరుతో ప్రజల్లోకి పోయి సాధించుకున్నాం అని కేసీఆర్ గుర్తు చేశారు. నేడు భారతదేశ అభివృద్ధి గుణాత్మక మార్పు లక్ష్యంగా భారత రాష్ట్ర సమితిగా పరిణామం చెందడం చారిత్రక అవసరం అని కేసీఆర్ నొక్కి చెప్పారు. బీఆర్ఎస్ అనే వెలుగుదివ్వెను దేశం నలుమూలలకు వ్యాపింపచేద్దాం. తెలంగాణ కీర్తి కిరీటాన్ని భరతమాత పాదాల ముందు పెట్టి దేశ ప్రతిష్టను ద్విగుణీకృతం చేసి భరతమాత సంతృప్తి చెందేలా బీఆర్ఎస్‌తో మన ప్రయాణం కొనసాగిద్దాం అని కేసీఆర్ పిలుపునిచ్చారు.
14న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభం..
డిసెంబర్ 14వ తేదీన ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించుకుందాం అని కేసీఆర్ తెలిపారు. అదే రోజు బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. పార్టీ ముఖ్యులంతా 13వ తేదీ సాయంత్రానికి ఢిల్లీ చేరుకోవాలి. మరో రెండు మూడు నెలల్లో మన సొంత బీఆర్ఎస్ భవనం పూర్తవుతుంది. అక్కడి నుంచే పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభించుకోవచ్చు అని కేసీఆర్ పేర్కొన్నారు.

## వణికిస్తున్న 'మాండౌస్' తుఫాను..

-మొదటి పేజి తరువాయి

అన్నారు. తమిళనాడు, ఏపీలకు మరో 48 గంటల్లో భారీ వర్షం పడే సూచన ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మాండౌస్ సైక్లోన్.... ఏపీ, తమిళనాడు రాష్ట్రాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మాండౌస్ తీవ్ర తుఫాన్ నుంచి అతి తీవ్ర తుఫాన్ గా మారే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు . తుఫాన్ తీరం దాటే సమయంలో 80 నుంచి 117 కిలోమీటర్ల వేగంతో తీవ్ర గాలులు వీచే అవకాశం ఉందని IMD పేర్కొంది. మాండౌస్ సైక్లోన్ తమిళనాడు మల్లాపురానికి 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రకృతమైందని తెలిపింది. ఇది పుదిచ్చేరి, శ్రీహరికోట మధ్య ఇవాళ అర్ధరాత్రి లేదంటే రేపు తెల్లవారుజామున తీరం దాటే అవకాశం ఉందని చెప్పింది.

**తమిళనాడులో..**

తుఫాన్ ముప్పుతో తమిళనాడులోని చెంగలపట్టు, కాంచీపురం, విల్లుపురం జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. సైక్లోన్ ప్రభావం ఎక్కువగా ఉన్న 12 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. గ్రేటర్ చెన్నై పరిధిలోని అన్ని పార్కులు, ప్లే గ్రౌండ్స్ ను మూసివేశారు. మరోవైపు చెన్నై నుంచి బయల్దేరాల్సిన 16 విమానాలను రద్దు చేశారు. అందులో అంతర్జాతీయ విమానాలు కూడా ఉన్నాయి.
ఇప్పటికే తమిళనాడు ఉత్తర ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బీచ్ లలో షాపులను అధికారులు మూసి వేయించారు. చెన్నైలో 169 సహా 5,093 సహాయ కేంద్రాలు, తమిళనాడు అంతటా 121 షెల్టర్లు ఏర్పాటు చేశారు. చెంగల్పట్టు, విల్లుపురం, కాంచీపురం, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయంటున్నారు అధికారులు. 10 జిల్లాల్లో NDRF టీమ్ లు మోహరించాయి. తుఫాను హెచ్చరికలతో కోస్ట్ గార్డ్ చర్యలు తీసుకుంటోంది. ఫిషింగ్ బోట్లను హార్బర్ కు తిరిగి రావాలని ఆదేశించారు.

**ఏపీలో..**

ఏపీపైనా మాండౌస్ తుఫాన్ ప్రభావం చూపిస్తోంది. దక్షిణ కోస్తా, రాయలసీమలో వర్షాలు పడుతున్నాయి. నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలతో పాటు పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు అధికారులు. తిరుపతి జిల్లాలో భారీ వర్షం పడుతోంది. దీంతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మరో 48 గంటలు దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. మిగిలిన చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపారు. తుఫాన్ ప్రభావం చూపే జిల్లాల్లో అధికారులను అప్రమత్తం చేసింది ప్రభుత్వం . సహాయ చర్యల కోసం మొత్తం 5 NDRF , 4 SDRF టీములు రెడీగా ఉన్నాయి.

**పుదుచ్చేరిలో ..**

తుఫాను ప్రభావంతో పుదుచ్చేరిలో భారీ వర్షాలు పడుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఈ పరిస్థితులపై అధికారులతో సీఎం ఎన్ రంగస్వామి రివ్యూ చేశారు . అధికారులు, సిబ్బందితో కలిసి వర్ష ప్రభావిత ప్రాంతాల్లో తిరిగారు. రాష్ట్రంలో 238 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు రంగస్వామి.

## కేంద్ర నిధులతోనే రాష్ట్రాభివృద్ధి

-మొదటి పేజి తరువాయి

అభివృద్ధి జరుగుతోందని, వాటిలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంపై రూ.5 లక్షల కోట్ల అప్పులు మోపారని వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఇవాళ వారి కుటుంబ సభ్యులను వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. విఠల్ రెడ్డి, ఆయన తమ్ముడు రమేష్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను వివేక్ పరామర్శించారు.

## సీఎం కేసీఆర్ సభలో మహిళల ఆందోళన

-మొదటి పేజి తరువాయి

ప్లకార్డులతో నిరసన తెలిపారు. 2017 టీఆర్టీలో ఉర్దూ మీడియం పోస్టులకు మెరిట్ ప్రకారం నియామకాలు చేప ట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న మహిళ లను పోలీసులు అక్కడి నుంచి బయటకు పంపించారు.

**పవర్ ఐలాండ్‌గా హైదరాబాద్**

హైదరాబాద్‌ను పవర్ ఐలాండ్‌గా మార్చినట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. న్యూయార్క్, లండన్, పారిస్ నగరాల్లో కరెంట్ పోయినా..హైదరాబాద్‌లో కరెంట్ పోదన్నారు. హైదరాబాద్ నగరం పవర్ సెక్టార్‌లో అనుసంధానం అయిందన్నారు. హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రపంచమే అబ్బుర పడే విధంగా హైదరాబాద్‌ను డెవలప్ చేస్తామని చెప్పారు. అందుకోసం ఎంతైనా ఖర్చు చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే వరల్డ్ బెస్ట్ గ్రీన్ సిటీ, బెస్ట్ లివబుల్ సిటీ అవార్డులు హైదరాబాద్?కు వచ్చాయని వెల్లడించారు. అన్ని మతాలు, కులాలు, జాతులను అక్కున చేర్చుకున్న హైదరాబాద్..విశ్వనగరంగా మారుతుందని చెప్పారు.

## యువతి సేఫ్... నిందితుడు అరెస్ట్

-మొదటి పేజి తరువాయి

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం ఓ యువతి కిడ్నాప్ నకు గురైందనే వార్త కలకలం రేపింది. తమ కూతురుని నవీన్ రెడ్డి అనే వ్యక్తి ఇంటికి వచ్చిదాడి చేసి, తీసుకెళ్లారని కుటుంబ సభ్యులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తూర్కయాంజల్ మున్సిపాలిటీ రాగన్న గూడలో ఈ ఘటన జరిగింది.
బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ కూతురిని మిస్టర్ టీ ఓనర్ నవీన్ రెడ్డి తీసుకెళ్లాడని యువతి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాదాపు 100 మందికిపైగా యువకులతో నవీన్ రెడ్డి.. తమ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులపై దాడిచేసి తమ కూతురిని బలవంతంగా తీసుకెళ్లాడని చెప్పారు. ఇంట్లోని సీసీ కెమెరాలు, ఇతర సామాగ్రిని నవీన్ తో వచ్చిన మనుషులు ధ్వంసం చేశారని తెలిపారు. అడ్డు వచ్చిన వారందరిపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలోనే నవీన్ రెడ్డిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. అయినప్పటికీ యువతిని కొంతకాలంగా నవీన్ రెడ్డి వేధిస్తున్నాడని చెబుతున్నారు. నవీన్ రెడ్డి కొంతమంది మనుషులతో తమ ఇంటికి వచ్చి గొడవ చేస్తున్న సమయంలో పోలీసులకు, 100కు కాల్ చేసినా స్పందించలేదని యువతి తల్లిదండ్రులు ఉదయం ఆరోపించారు. విషయం తెలియగానే వెంటనే ఘటనాస్థలానికి ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వరరావు వెళ్లారు. అక్కడి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. కిడ్నాపర్లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని ఏసీపీ ఉమామహేశ్వరరావు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బాధితుల ఇంట్లో పలు చోట్ల రక్తపు మరకలను గుర్తించారు. ఈ ఘటనలో దాదాపు10 కార్లు ధ్వంసమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
మరోవైపు.. యువతి కుటుంబ సభ్యులు, బంధువులు సాగర్ హైవేపై ధర్నాకు దిగారు. దీంతో దాదాపు ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆదిభట్ల సీఐ నరేందర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ.. సాగర్ రోడ్ పై ధర్నా చేపట్టారు. తమ బిడ్డ ఆచూకీ తెలపాలని డిమాండ్ చేశారు.

**నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం : రాచకొండ అడిషనల్ సీపీ**


యువతి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై కఠిన సెక్షన్లు అమలు చేశామని, నిందితులపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామని రాచకొండ అడిషనల్ సీపీ సుధీర్ బాబు స్పష్టం చేశారు. కిడ్నాప్ కు గురైన యువతిని క్షేమంగా కాపాడేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని అంతకుముందు చెప్పారు. ఈ సమయంలో అన్ని వివరాలను చెబితే దర్యాప్తునకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. అంతకుముందు.. తమ కూతురిని రక్షించాలంటూ రాచకొండ అదనపు కమిషనర్ సుధీర్ బాబు కళ్లపై యువతి తల్లి పడి ప్రాధేయపడింది.

# సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి తరలి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు

(ఏఎస్ రావునగర్/శుభ తెలంగాణ) ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బోయినపల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి టిపిసిసి కార్యదర్శి ఉప్పల్ బి బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. రక్తదానం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి.....



బోయిన్ పల్లి/శుభ తెలంగాణ) బోయిన్ పల్లి తెలంగాణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన, న్యూ మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ వంశీ - భావన పెళ్లి వేడుకలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మరియు దినేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గురుస్వాములను సత్కరించిన నీరుకొండ సతీష్ బాబు........



(కాప్రా /శుభ తెలంగాణ ) శబరిమల అయ్యప్ప స్వామి దీక్షలో భాగంగా 41 రోజులు కఠిన నియమ నిష్టలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు ఎల్లారెడ్డి గూడ హనుమాన్ టెంపుల్ నుండి బయలుదేరిన గురుస్వాములు పాండు స్వామి గురు (18 వ పడి),భాస్కర్ గురు స్వామి, బిక్షపతి గురు స్వాములను కలిసి సత్కరించి శబరిగిరీసుని యాత్ర సజావుగా సాగాలని మనసారా కోరుకోవడం జరిగింది అని నీరు కొండ సతీష్ బాబు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేరుకొన్నారు.

# చెన్నాపురం చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం....




(జవహర్ నగర్ /శుభ తెలంగాణ) మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, చెన్నాపురం చెరువులో గుర్తు తెలియని (45) వ్యక్తి మృతదేహం లభ్యం. మృతుదేహం చెరువులో నుంచి బయటకు తీయడానికి ఈతగాళ్లు లేకపోవడంతో, స్వయంగా రంగంలోకి దిగి, మృతదేహాన్ని వెలికి తీసిన జవహర్ నగర్ పెట్రోలింగ్ సిబ్బంది రవీందర్, నాగరాజు. మృతదేహాన్ని చెరువులో నుంచి వెలికి తీయడంలో, మున్సిపాలిటీ సిబ్బంది కోసం ఎదురుచూడకుండా తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించిన పెట్రోలింగ్ సిబ్బందిని అభినందిస్తున్న జవహర్ నగర్ ప్రజలు. కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన జవహర్ నగర్ పోలీసులు

# పెళ్లి విందు ఉండగ... ప్రజలెందుకు దండగ....

### కీసర ఆర్డీవో సిబ్బంది నిర్వాకం.... వత్తాసు పలుకుతున్న ఆర్డీవో......



( మేడ్చల్ జిల్లా/ శుభ తెలంగాణ )ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ సిబ్బంది డ్యూటీ సమయంలో ప్రజా సమస్యలను గాలికి వదిలి వివాహ విందులో విహరించడం చర్చాంసముగా మారింది. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా కీసర ఆర్డీవో కార్యాలయంలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఎప్పటిలానే తమ సమస్యలను చెప్పుకోవడానికి, తమ ఫిర్యాదుల వివరాలు తెలుసుకోవడానికి పదుల సంఖ్యలో ఫిర్యాదుదారులు కీసర ఆర్డీవో కార్యాలయానికి రావడం జరిగింది. తీరా అక్కడ చూస్తే ఆఫీసు తెరిచే ఉంది కానీ లోపల ఎవ్వరూ లేకపోవడంతో వారు అవాక్కయ్యారు పదినిమిషాలు.. అరగంట... గంట. ఇలా గంటలు గడుస్తున్న ఎవరి జాడ లేకపోవడంతో ఈరోజు ఏదైనా సెలవు ఉందా అనుకుంటూ ఇతరులకు ఫోన్లు చేసి సెలవు కాదు నిర్ధారించుకున్నారు. శనివారం, ఆదివారం సెలవు కావడంతో శుక్రవారం సందర్శకుల తాకిడి కూడా ఎక్కువగానే ఉంది. అయితే సమయం గడుస్తున్న సిబ్బంది జాడ కనిపించకపోవడంతో మీడియా దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న మీడియా ప్రతినిధులకు కూడా కాళీ కుర్చీలో దర్శనం ఇవ్వడంతో వారు కూడా ఖంగుతిన్నారు. సిబ్బంది ఎవరూ లేకపోవడం తలుపులు పూర్తిగా తెరిచి ఉండడంతో కీసర ఆర్డీవోను ఫోనులో సంప్రదించడం జరిగింది. తమ సిబ్బంది అంతా పెళ్లికి వెళ్లారంటూ ఆర్డీవో చావుకబురు చల్లగా చెప్పారు. ప్రజలు చాలామంది నిక్షిస్తున్నారని గంటల నుండి పడిగాపులు పడుతున్నారని ఆయనకు తెలుపుగా తమ సిబ్బందికి పెళ్లికి వెళ్లారని కొద్ది సేపట్లో తానే ఆఫీస్ కు వస్తానని సమాధానం చెబుతూ సిబ్బంది చేసిన పనికి వత్తాసు పలికారు. అయితే ఆఫీసు సమయంలో ఎవరు ఉండకుండా డోర్లు బార్లా తెరిచి సిబ్బంది మొత్తం పెళ్లికి వెళ్లడానికి ఖండించాల్సిన ఉన్నత ఉద్యోగి అలా వాకాల్తా పుచ్చుకోవడాన్ని ఫిర్యాదుదారులు ఖండించారు. దీనిపై మీడియా ప్రతినిధులు మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. తాము పదుల కిలోమీటర్ల దూరం నుండి పనుల మీద వచ్చామనీ తీరా ఇక్కడ పరిస్థితి ఇలా ఉందంటూ ఫిర్యాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా డ్యూటీ సమయంలో ప్రజా సమస్యలను గాలికి వదిలి వినోద కార్యక్రమాల్లో పాల్గొన్న సిబ్బందిపై వారికి వత్తాసు పలుకుతున్న ఆర్టీవో పై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.




## అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు.



ఎల్బీనగర్ :తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను అబ్దుల్లాపూర్ మెట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మునికుంట్ల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ముఖ్యఅతిథులుగా స్థానిక ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రతినిది చిలుక మధుసూదన్ రెడ్డి హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల ఆకాంక్షను, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరికను తెలంగాణ రాష్ట్రం ఇచ్చి సోనియాగాంధీ తెలంగాణ కలను సాకారం చేసిందని, తెలంగాణ ప్రజలందరూ సోనియాగాంధీకి రుణపడి ఉంటారని తెలియజేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టడం ఖాయమని అన్నారు. సోనియా గాంధీ చేసిన త్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, కెశెట్టి వెంకటేష్, కో అప్షన్ సభ్యుడు ఎండి గౌస్, స్థానిక ఉపసర్పంచ్ చెరుకు కావ్య శివశంకర్ గౌడ్, మందుగుల శ్రీకాంత్ గౌడ్, మహేష్ ముదిరాజ్, సురివి పోచయ్య, బొర్ర శ్రీకాంత్, నితిన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన ఎంపీపీ.



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని, మండల పరిషత్ కార్యాలయంలో, అల్లాపూర్ గ్రామానికి చెందిన మార్గం భార్గవ్ తండ్రి గంగారంకు, అనారోగ్యంతో బాధపడుతూఉన్న ఆయనకు, చికిత్స చేయించుకోవడానికి సీఎం సహాయ నిధికి కోరగా, సీఎం సహాయ నిధి నుండి 30 వేల రూపాయల చెక్కును పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిరంతరం పేదవారిని ఆదుకుంటూ నిరుపేద కుటుంబాలకు పేదరికాన్ని దూరం చేసే విధంగా, భరోసా కల్పిస్తున్నటువంటి ప్రభుత్వం సీఎం కేసీఆర్ తెరాస ప్రభుత్వం అని వారు అన్నారు. కార్యక్రమంలో, పిట్లం వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంబరెడ్డి, మరియు సర్పంచ్, ఉప సర్పంచ్ వెంకట్ కుమార్, తేరాస పార్టీ నాయకులు, గోపాల్ రెడ్డి, మారుతి రావు, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా శ్రీ అయ్యప్ప పూజా కార్యక్రమం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ :హయత్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వగృహంలో శ్రీ అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులుగా హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంస్థ జాతీయ సభ్యులు పేరాల శేఖర్ రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల చట్టం 2016 గురించి అవగాహన కల్పించిన:- కోనేటి వెంకన్న




అడ్డగుడూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో అల్ ఇండియా పుట్టు వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగులపై జరుగుతున్న భౌతిక, లైంగిక దాడులు రోజు రోజుకి పెరుగుతున్నందున వికలాంగుల హక్కుల చట్టం- 2016 సెక్షన్ 91,92 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియ పుట్టు వికలాంగుల సంఘం వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు కోనేటి వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వికలాంగులను కించపరిచిన, అవమానపరిచిన మనోవేదనకు గురిచేసిన ఆ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ చట్టం అమలు చేయని యెడల మా సంఘం అధ్యర్యంలో ఉద్యమం చేస్తామని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా పుట్టు వికలాంగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు కంబాల వీరభద్రయ్య మాట్లాడుతూ చట్టంపై అవగాహన లేక చాలా అవమానలు, అవహేళనలు జరుగుతున్నాయని, గ్రామ, మండల పరిధిలో ఉన్న వికలాంగులకు వికలాంగుల చట్టం - 2016 పై అవగాహన కల్పించి , తప్పకుండా చట్టం అమలు చేసి వికలాంగులకు న్యాయం చేయాలి అని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ ఉదయ్ కిరణ్, ఏ ఎస్.ఐ బిక్షం, పోలీస్ సిబ్బంది, దివ్యాంగుల మండల అధ్యక్షుడు గజ్జల రవి, పనుమటి సైదులు, కాసగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
10 డిసెంబర్ 2022
www.subhatelangana.in



# ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు..





డోర్నకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు & పిసిసి సభ్యులు మాలోత్ నెహ్రు నాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్, సీరోల్ మండల కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జగదీష్, పట్టణ అధ్యక్షులు భూక్యా తారా సింగ్, మున్సిపల్ పర్యవేక్షకులు హరికృష్ణ, సీనియర్ నాయకులు శంకర్ నాయక్, భూక్యా శ్రీను, ఇస్లావత్ అనిల్, డోర్నకల్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, సీరోల్ మండల బాధ్యులు రంగన్న గౌడ్, మాజీ వైస్ దన్సా్యా నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రామదాస్ నాయక్,సీరోల్ మండల సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణము ఏర్పాటు చేయకూడదు




ఈరోజు పెద్ద కిస్టాపురం గ్రామపంచాయతీ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణము ఏర్పాటు చేయకూడదని అధికారులకు గ్రామస్తులు విన్నవించారు ఎందుకంటే జడ్పీహెచ్ఎస్ స్కూల్లలో గ్రామీణ క్రీడ ప్రాంగణము ఏర్పాటు చేస్తే స్కూల్లో చదువుతున్న పిల్లల భవిష్యత్తు ఆగమైతదని గ్రామస్తులు కోరుతున్నారు మరియు ప్రభుత్వ భూమి గుర్తించి భూమిలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాణము ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మరియు స్కూల్ యొక్క చైర్మన్ విన్నపించారు మరియు ఈ విషయంపై స్పందించి అధికారులు గుర్తించి ప్రభుత్వ భూమిలో క్రీడా ప్రాంగణము ఏర్పాటు చేయాలని పెద్ద కిష్టాపురం పెద్దమనుషులు డిమాండ్ చేశారు మరియు ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఎక్కువ చైర్మన్ గంగావత్. చిన్న మరియు గ్రామ పెద్దలు పాక. వెంకన్న. జీ. సాయి. గుంతెటి రమేష్ భుక్యా రాజేందర్ తీర్పయ్య జ్యోతిబాస్ మోతిలాల్ వెంకన్న మరియు. తదితరులు పాల్గొన్నారు..

# బాల కార్మికులు, బాల్యవివాహాలు లేని బస్తీగా తయారు చేద్దాం

- ఇలాంటి కార్యక్రమాలకు నేను ముందుంటా
- డిప్యూటీ మేయర్: రెడ్డి శెట్టి శ్రీనివాస్



**మేడ్చల్ జిల్లా** :జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 8 వ, డివిజన్ సంతోష్ నగర్ లో బస్తీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ కార్యక్రమంలో బాలల హక్కులు, మరియు బాలల చట్టాల మీద బాలకార్మికల గురించి బాల్యవివాహాల గురించి అలాగే మహిళా చట్టాలపై న అవగాహన కలిపించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మరియు అంగన్వాడీ సూపర్ వైజర్ లక్ష్మి, దివ్యదిశ సంస్థ ప్రతినిధి శంకర్, మేడ్చల్ జిల్లా ఇన్చార్జులు, స్వేచ్ఛ వేదిక రాజు చైల్డ్ లైన్ టీం అలాగే అంగన్వాడీ టీచర్స్ బాలమణి సరస్వతి అనసూయ, వనజాక్షి, అనురాధ, జయ అనిత, మునిష, శాంతకుమారి, పద్మ, కళ్యాణి, అనురాధ, రేణుక, రజిత,అనిత, వెంకట్ లక్ష్మి, సుజాత, జానకి, నిర్మల మేరి, మనోరమ్మ పాల్గొన్నడం జరిగింది బస్తీ లీడర్స్ మరియు మహిళా లీడర్స్ భారతి, పద్మావతి, కవిత, సునంద,రాణి హారతి లావణ్య, నాగమణి, శ్రీలక్ష్మి, రాధిక,బస్తీ వాసులు పాల్గొన్నారు డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ సార్ మాట్లాడుతు పిల్లల సమస్యలు, మహిళా సమస్యలు ఏమైనా ఉంటే ఎలాంటి సమస్యలైనా నా దృష్టి కి తీసుకు రండి మనమందరం కలిసి పరిష్కారం చేద్దాం, బాల్యవివాహాలు లేని బస్తీ గా, బాలకార్మికులు లేని బస్తీ గా తయారు చేద్దాం, ఇలాంటి కార్యక్రమాలకు నేను ముందుంటనాని చెప్పడం జరిగింది.

# రాజేష్ నాయక్ కు ఓయూ డాక్టరేట్

తొర్రూరు మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సాధించారు.

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండా కు చెందిన రాజేష్ నాయక్ పురావస్తు విభాగం ( ఆర్కియాలజీ) లో తెలంగాణ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, న్యాక్ కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ వెంకటాచలం పర్యవేక్షణలో ' ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజనుల సంస్కృతి, జీవన విధానం' అనే అంశంపై పీహెచ్ డీ పరిశోధన పూర్తి చేశారు. అనంతరం ఆయన సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ఇస్తున్నట్లు ప్రకటించారు.

# 100మందితో వచ్చి సినిమా స్టైల్లో యువతిని కిడ్నాప్





**ఇబ్రహీంపట్నం** : తుర్కయంజా ల్ మున్సిపల్ పరిధిలోని ఆదిభట్లలో యువతి కిడ్నాప్ కలకలం రేపింది. సినిమా స్టైల్లో ఎంట్రీ ఇచ్చిన కిడ్నాప్ గ్యాంగ్ నానా బీభత్సం చేశారు. 100మంది ఒక్కసారి యువతి ఇంటిపై దాడి చేసి ఎత్తుకు పోయారు.అడ్డువచ్చినవారిపై దాడికి తెగబడ్డారు.యువతిని పరహరిస్తున్న సమయంలో తల్లిదండ్రులు అడ్డుకున్నారు. వారిని కొట్టి యువతిని తీసుకెళ్లిపోయారు. కిడ్నాప్ గ్యాంగ్ యువతి తల్లిదండ్రులు గట్టిగా కేకలు వేయటంతో చుట్టుపక్కలవారు వచ్చి గ్యాంగ్ ను అడ్డుకునేందుకు యత్నించగా వారిపై కూడా దాడి చేసి యువతిని తీసుకెళ్లిపోయారు. అచ్చు సినిమా స్టైల్లో జరిగిన ఈ కిడ్నాప్ ఘటన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కిడ్నాప్ గ్యాంగ్ యువతి ఇంటిలో విధ్వంసం చేశారు. కనిపించిన వస్తువులను ధ్వంసం చేశారు. కార్లను కూడా ధ్వంసం చేశారు.ఈ కిడ్నాప్ వెనుక ప్రేమ వ్యవహారం ఉన్నట్లుగా తెలుస్తోంది.

ఈ కిడ్నాప్ పై యువతి తల్లి దండ్రులు ఫిర్యాదు మేరకు ఏసీపీ ఉమామహేశ్వర రావు ఘటనాస్థలానికి చేరుకున్నారు.యువతి కోసం ప్రత్యేక పోలీసుబృందాలను ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేశారు.కిడ్నాప్ చేసింది మిస్టర్ టి టైమ్ ఓనర్ నవీన్ రెడ్డి అనే వ్యక్తి అని యువతి తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. దీంతో నవీన్ రెడ్డి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా కిడ్నాప్ కు గురి అయిన యువతి ముచ్చర్ల వైశాలి డాక్టర్ చదవుతోంది. వైశాలిని నవీన్ రెడ్డి ప్రేమించాడు. ఈక్రమంలో వైశాలికి తల్లిదండ్రులు పెళ్లి నిశ్చించారు. వారి ఇంటిలో పెళ్లి పనులు కూడా జరుగుతున్నాయి. పెళ్లికి చుట్టాలు కూడా వచ్చారు. పెళ్లి సందడితో ఇల్లంతా సందడి సందడిగా ఉంది. ఈక్రమంలో నవీన్ రెడ్డి సినిమా స్టైల్లో 100మంది గ్యాంగ్ తో వైశాలి ఇంటికి వచ్చాడు.వైశాలిని తీసుకెళ్లటానికి యత్నిస్తుండ గా ఇంట్లో ఉన్న బంధువులు, తల్లిదండ్రులు వారిని అడ్డుకున్నారు. దీంతో సదరు గ్యాంగ్ వారిపై దాడి చేశారు. ఇంట్లో వస్తువుల్ని..ఇంటి బయట ఉన్న కారుని ధ్వంసం చేశారు. దౌర్జన్యంగా వ్యవహరిస్తు వైశాలిని ఎత్తుకుపోయారు. కాగా..మరి వైశాలికి ఇష్టం ఉండే వెళ్లిందా? లేక బలవంతంగా తీసుకెళ్లారా? అనే విషయం తెలియాల్సి ఉంది. వైశాలి ఆచూకీ కోసం ఏసీపీ ఉమామహేశ్వర రావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆ పరిసరాల్లో ఉండే సీసీ టీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. వైశాలి కోసంపోలీసులు బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నారు. సాయంత్రం తండ్రి దామోదర్ కి ఫోన్ చేసి నేను క్షేమంగా ఉన్నాను నా గురించి ఆందోళన చెందొద్దని వైశాలి తెలిపింది .





## తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గుండె బాబు బదిలీ
## . ఇంచార్జ్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ఎస్ కుమార్.






**తొర్రూర్** :మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న గుండె బాబు ను బదిలీ చేస్తూ సి డి ఎం ఏ హైదరాబాద్ కి అటాచ్డ్ చేయడం జరిగింది. జిల్లాలోనే రెండవ అతిపెద్ద పట్టణంగా పేరొందిన తొర్రూరు మున్సిపాలిటీ ఏర్పాటైనప్పటినుండి కమిషనర్ గా బాధ్యతలు తీసుకుని తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో తన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చారు. మున్సిపల్ కమిషనర్ గా గుండె బాబును బదిలీ చేయగానే

వెంటనే తొర్రూర్ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న సింగారపు కుమార్ ను ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులంతా సహకరించాలని ఆయన కోరారు.

# బాల్కొండలో భారతీయ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ నాయకుల సంబరాలు



బాల్కొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సంఘం టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా ఆమోదించడంతో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచి టపాకాయలు కాల్చి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్,మండల నాయకులతో కలిసి వారు మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయల్లోకి వెళ్లడం శుభసూచకమని దేశంలో "కేసీఆర్ రావాలి దేశం మారాలి"అనే విధంగా దేశ ప్రజల మద్దతు ఉంటుందని వారు తెలిపారు .తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రవేశ పెట్టిన పథకాలే దోహదపడతాయని వారు తెలిపారు.

ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,ఎంబరి నర్సయ్య,ఏనుగందుల శ్రీనివాస్,న్యావానంది సాయన్న,తోట వంశీ,సర్పంచ్లు పెంటు లింబాద్రి,సంతకుల జువ్వన్న,ఎంపిటీసీ సభ్యులు రాం రాజ్ గౌడ్,కన్న పోశెట్టి,సనుగుల శ్యామ్ సుందర్,ఉపసర్పంచ్లు షేక్ వాహబ్,జాపు మల్లేష్,మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్,మండల గంగారాం,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు %హీూ% షాహిద్,వార్డు సభ్యులు గాండ్ల రాజేష్,సయ్యద్ రియాజ్ అలీ,బాద్గుణ రంజిత్ యాదవ్,మండల నాయకులు మల్లెపూల శ్రీనివాస్ గౌడ్,ద్యావతి రాజు(మురళీ),దుదాటి సూర్యప్రకాష్,తలారి రాజేందర్,నల్లూరి హరికృష్ణ,మహమ్మద్ అన్వర్,తోపారం గంగాధర్,గాండ్ల హరీష్,ఎర్రం సాగర్,ఉష్కర్ రాంచందర్,షేక్ ఆరిఫ్,షేక్ ఆరిఫ్,అబ్దుల్ రౌఫ్,ముజీబ్,ద్యావతి మురళీ(పోతరాజు),మెట్టు అశోక్,ఇమ్రాన్ ఖాన్,%వీణ% జావీద్,తెడ్డు చక్రి,హాఫీజ్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,ఎంపీటీసీలు,రైతు బంధు మండల,గ్రామ కో ఆర్డినేటర్ లు,డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సొసైటీ చైర్మన్,వైస్ చైర్మన్,మండల,గ్రామ,కోప్షన్ సభ్యులు,ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు,మండల,గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు. డాక్టర్ చందావత్ రమేష్ నాయక్..



డోర్నకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు జోగ్య తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చందావత్ రమేష్ నాయక్ హైదరాబాద్ లో తన స్వగృహంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు శుభాకాంక్షలు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఇంకా బతికే ఉందని అన్నారు రాబోయే ఎలక్షన్లలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం, శ్రీనివాస్ దీపక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# దేశ్ కి నేత కెసిఆర్:- సోషల్ మీడియా కోఆర్డినేటర్




తెలంగాణ రాష్ట్ర సమితి ని భారత్ రాష్ట్ర సమితి గా సీఎం కెసిఆర్ ఆవిర్భావం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఐలోని అభిషేక్ మాట్లాడుతూ...2001లో తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమ పార్టీ గా ఉద్భవించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాటంలో, రాష్ట్ర ఏర్పాటులో బలంగా నిలపడ్డ జెండా తెరాస అని అన్నారు. ఏర్పాటు తరువాత తెలంగాణ లో కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తూ, సామజిక, ఆర్థిక అసమానతలు లేకుండా బంగారు తెలంగాణ నిర్మాణం జరుగుతుంది. ఈ సమయంలో దేశం, దేశ ప్రజలు తెలంగాణ రాష్ట్ర వైపు చూస్తూ, తెలంగాణాలో వున్న సంక్షేమ పతకాలు, ప్రాజెక్టులు, అభివృద్ధి దేశానికి కావాలి అది ఒక కెసిఆర్ తోనే సాధ్యం అని, దేశ్ కి నేత అని కోరుకుంటున్నారు.ఇక దేశంలో కెసిఆర్ నాయకత్వంలో, నరేంద్ర మోడీ ఉన్మాదానికి, నియంతృత్వానికి నాంది పలికే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com